





HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 8-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# అక్రమ ఇసుక రవాణాపై కలెక్టర్ సీరియస్

**వాల్టా చట్టం అమలు లో నిర్లక్ష్యం సహించం అక్రమ రవాణా వాహనాల సీజ్‌కు ఆదేశాలు**

**ఫిల్టర్ సాండ్ అక్రమ వ్యాపారంపై గట్టి నిఘా ఇసుక కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**రెవెన్యూ, పోలీస్, మైనింగ్ సంయుక్త దాడులు చెయ్యాలి భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి వేగం పెంచాలి**

**జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై విస్తృత అవగాహన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశాలు**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 07:**

జిల్లాలో అక్రమంగా ఇసుక, కంకర, గ్రావెల్ రవాణాను కట్టుదిట్టంగా నియంత్రించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. వాల్టా చట్టంతో పాటు మోటార్ వాహనాల చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. శనివారం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్, భూగర్భజల శాఖ అధికారులతో అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణా నివారణపై చర్చించారు. జిల్లాలో వాల్టా చట్టం అమలు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అవగాహన, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, ఎస్ఐఆర్ నమోదు వంటి అంశాలపై వీడియో

మిగతా 2లో

# ప్రొఫెషనల్ టాక్స్ వసూలు హేయమైన చర్య

**-టిపిటిఎఫ్ డివిజన్ అధ్యక్షులు కానుగు సతీష్**



**చౌటుప్పల్. మార్చి 7. క్రైమ్ మిర్రర్ :** ప్రైవేట్ టీచర్ల నుంచి ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేయాలనే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు కానుగు సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూలుగుతున్న నక్కపై తాటి పండు పడినట్లు అరకోర జీతాలతో దుర్భర జీవితాన్ని గడుపుతున్న ప్రైవేటు టీచర్ల నుంచి వృత్తి పన్ను వసూలు చేయడం చాలా సిగ్గుచేటని, ఎంతోమంది భావి భారత పౌరులను తీర్చిదిద్దే టీచర్లను ఇబ్బందులకు గురి చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం తక్షణమే ఇట్టి ఆలోచనను విరమించుకోకపోతే క్షేత్రస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అలాగే బడ్జెట్ పాఠశాలలకు కమర్షియల్ టాక్స్ నుండి విముక్తి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిఫిటీఎఫ్ యాదాద్రి జిల్లా కార్యదర్శి గుణమోని ఐలయ్య, ప్రైవేట్ ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు,రమేష్, నాగమణి,ఇందిర,నాగు, బ్రహ్మాచారి,నాయుడు, ఇంతియాజ్, శిల్ప, రవళి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పాఠశాలలోని పాత సామాగ్రిని పూర్తి స్థాయిలో తొలగించాలి
- 10వ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి
- పరీక్షల గ్యాప్ లో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణ



2లో

# అక్రమ ఇసుక రవాణాపై కలెక్టర్ సీరియస్

కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇసుక, కంకర అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణాలో పాల్గొనే వాహనాలను సీజ్ చేసి మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఫిల్టర్ సాండ్ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. సహజ ఇసుకకు బదులుగా కృత్రిమంగా ఇసుక తయారు చేసి విక్రయించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఇసుకను నిర్ణీత ధరలకే అందిస్తున్నందున దీనిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నారాయణఖేడ్, జోగిపేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ల ద్వారా ఇసుకను నిర్ణీత ధరలలో అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లాలో ఇసుక కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, గ్రావెల్ వినియోగానికి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు. మొరం, గ్రావెల్ తవ్వకాలపై సాంకేతికంగా తనిఖీలు నిర్వహించి తవ్వకాల వివరాలను పరిశీలించాలని తెలిపారు. ఇప్పటివరకు నమోదు చేసిన అక్రమ రవాణా కేసుల వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కుల, ఆదాయ, నివాస ధృవపత్రాల జారీ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై మండల, గ్రామ స్థాయిలలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా భూగర్భ శాఖ అధికారి ఎం. రఘుబాబు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి...

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైస్కూల్ హెడ్ మాస్టర్లు, ఎం.ఈ.ఓ. లతో విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు.ఇ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత అధికంగా ప్రాథమిక విద్యపై ఫోకస్ పెట్టడం జరిగిందన్నారు. విద్యాశాఖ పని తీరులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల ప్రణాళిక కట్టుదిట్టంగా నిర్వహించడంతో పాటు, రాబోయే 10వ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుధ్య నిర్వహణ ప్రధాన అంశంగా చేపట్టామని, ప్రతి పాఠశాలలో పనికి రాకుండా ఉన్న పాత సామాగ్రి, కంప్యూటర్, రిజిస్టర్ లు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా 70 లక్షల రూపాయలు ప్రభుత్వ పాఠశాలలకు నిధులు అందిస్తున్నామని, ఆ నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ పాఠశాలలో అవసరమైన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఫైల్ నిర్వహణ చాలా క్లీన్ గా ఉండాలన్నారు. టాయిలెట్ లలో ఎటువంటి సమస్యలు ఉన్నా స్థానిక సంస్థల అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలకు ఉన్న సామాగ్రి, ఆస్తుల వివరాలు సంక్షిప్తంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగే 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. ప్రతి పరీక్ష మధ్య ఉన్న గ్యాప్ లో ఉపాధ్యాయులు విద్యార్థులకు తోడుగా ఉంటూ ఒత్తిడి తగ్గించాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించడం వల్ల పిల్లల కెరియర్ కు మంచి ఫౌండేషన్ ఉంటుందని అన్నారు. విద్యార్థులు వీక్ గా ఉన్న సబ్జెక్టుల్లో ముఖ్యమైన పాఠ్యాంశాలు అనేకసార్లు ప్రాక్టీస్ చేసే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థి ఒత్తిడితో ఉంటే వచ్చింది కూడా రాయలేకపోతారని, ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చూడాలని కలెక్టర్ అన్నారు. పరీక్ష రాసిన తర్వాత దాని గురించి అనవసరపు చర్చలు పెట్టకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సరిగ్గా నిర్వహించేందుకు స్టాఫ్ అటెండెన్స్ చాలా కీలకమని, 90 శాతం ఉపాధ్యాయుల హాజరు ఉన్న పాఠశాలలు మంచి ప్రోగ్రెస్ కనబరిచాయని అన్నారు. స్టాఫ్ రెగ్యులర్ గా వస్తే విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు ఆటోమేటిక్ గా పెరుగుతాయని అన్నారు. ఉపాధ్యాయులు లీవ్ తీసుకోకుండా పాఠశాల విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఎటువంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. 99 రోజుల కార్యాచరణ ముగిసే నాటికి జిల్లాలో 100 శాతం విద్యార్థులకు ఆధార్, అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ద్వారా ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగయ్యాయని, రాబోయే సంవత్సరంలో ఉన్నత తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ పరిధిలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శవంతంగా నిలిచేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం హాజరు తక్కువగా ఉన్న పాఠశాలల వారిగా కారణాలు తెలుసు కుంటూ భవిష్యత్తులో మెరుగ్గా పని తీరు చూపించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఈఓ చైతన్య జైనీ, విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పిల్లిగుండ్ల గ్రామంలో మహిళా దినోత్సవ కార్యక్రమం

**పిల్లిగుండ్ల సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పిల్లిగుండ్ల గ్రామంలో శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించబడింది. గ్రామ సభలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గురించి చర్చించబడింది. అలాగే చెత్త సేకరణపై అవగాహన కల్పించేందుకు ఎన్ జీ వో సభ్యులు స్కిట్ ద్వారా కార్యక్రమం నిర్వహించారు. తరువాత మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా వాణి వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ అధికారులు, వార్డ్ సభ్యులు, యువత సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నీతి నిజాయితీకి,అభివృద్ధికి మారుపేరు తుమ్మల

# జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ బ్యూరో):** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవాకులు చెవాకులు మానుకోవాలని హితవు పలికారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పువ్వాడ అజయ్ కుమార్ భూదాన్ పేదలను కల్లబొల్లి కబుర్లతో మభ్యపెడుతున్నారని ఈ భూములపై గత ప్రభుత్వ హయాంలో కోర్ట్ లో వేశారని అట్టి తీర్పు ఈనాటికి వెలువడిందని, మాజి మంత్రి పువ్వాడ పది సంవత్సరాలు కళ్ళు మూకొన్నావా,భూదాన్ పేదల దగ్గర గద్దలలాగా మారి వారిని మభ్యపెట్టి వారి దగ్గర డబ్బులు పోగుచేసుకొన్నారని,ఇకనైనా అనవసర ఆరోపణలు మాని అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు దశాబ్దాల చరిత్ర గల నీతి నిజాయితీకి జిల్లా అభివృద్ధికి ఏ విధంగా పాటుపడ్డారో జిల్లా ప్రజలందరికీ తెలుసని, తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజక వర్గంలో గెలిచినప్పటి నుండి నియోజకవర్గం దినదినాభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. అటువంటి వారిపై నిందలు వేయటం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల గోపాల్, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ పాల్గొన్నారు.



# ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యం - డాక్టర్ కాట్రగడ్డ యమున

- సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తాం - బ్యాంక్ ఎంప్లాయ్ కె.రమేష్
- వచ్చే బడ్జెట్లో ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలి - నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఆరోగ్య సంరక్షణ కోసం డాక్టర్లు ఇచ్చే సలహాలను పాటించి ఆచరణలో పెడితేనే మనిషి జీవనశైలి దృఢంగా వుంటుంది అని నగర ప్రముఖులు డాక్టర్ కాట్రగడ్డ యమున, నున్నా నాగేశ్వరరావు, కె.రమేష్ పేర్కొన్నారు. శనివారం నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా మంచికంటి పంక్షన్ హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. బి. వి. కె మరియు సి పి ఎమ్ పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల శనివారం జరుగుతున్న నేపథ్యంలో శనివారం నాలుగు వందల పేషెంట్లకు బిపి, షుగర్, మూర్ఛ పేషెంట్లకు నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు కాంట్రగడ్డ యమున పలువురు పేషెంట్లకు జుజ+ ,ౕాఖీ టెస్ట్ లు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యానికి నిలువుటద్దం అని తెలిపారు. రెగ్యులర్ గా సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా మనిషి తన జీవిత కాలం ఎక్కువగా కొనసాగించే అవకాశం ఉంది అని తెలిపారు. సిగరెట్లు, మద్యం తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలి అని కోరారు. ప్రముఖ బ్యాంక్ ఎంప్లాయ్ కె.రమేష్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రతి నెలా పేదలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయం అని కొనియాడారు. తమ కుటుంబ నుంచి ఒక నెలకు సరిపడా మందులకు అయి ఖర్చును అందజేస్తామని హామీ ఇచ్చారు. సి పి ఎమ్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని ఆరోపించారు. వచ్చే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆరోగ్య రంగానికి నిధులు ఎక్కువ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ గా వున్న పోస్ట్ లు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రిలో జాయిన్ అయితే వాళ్ల ఆర్థికంగా చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి సుబ్బారావు, జెట్ల రంగారావు, అడపా జయశ్రీ, వినుషా ఆధ్వర్యంలో ఉచితంగా టెస్ట్ లు అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, ఎమ్ సుబ్బారావు , బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, జ౧ భద్రం, వాసిరెడ్డి వీరభద్రం, పి శివనారాయణ, ౕాఖ అఫ్జల్, ప్రమీల, విజయలక్ష్మి, సీతా రామశేఖరం తదితరులు పాల్గొన్నారు



## ఆత్మ సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో శనివారం 07-03-2026 వ రోజున రైతువేదిక నందు ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై ఏరువాక శాస్త్రవేత్త డా శ్రీలత రైతులకి శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరి మరియు పత్తి పంటల యాజమాన్య పద్ధతుల గురించి, సేంద్రియ వ్యవసాయం దాని యొక్క ప్రయోజనాల గురించి, నానో యూరియా ప్రయోజనాలను, విత్తన ఎంపికలు తీసుకోవలసిన జాగ్రత్తలను,అధిక సాంద్రత పత్తి సాగు గురించి దాని ప్రయోజనాల గురించి మరియు నిషేధిత హెచ్ టి పత్తి విత్తనాల వలన కలిగే నష్టాల గురించి రైతులకు వివరించడం జరిగింది అలాగే మండలం వ్యవసాయ అధికారిని అంజనీ దేవీ పచ్చిరొట్టె ఎరువులుప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ కలమ్మ యాదయ్య వేములకొండ గ్రామం ఉప సర్పంచ్ సాయికుమార్, ఏఈవో లుభగీరథ, సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉంది

- యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి- వెంకటరమణ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి07(క్రైమ్ మిర్రర్):** రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులో ఉన్నదని, డిమాండు కు తగ్గట్లుగా సరఫరా చేస్తున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణ రెడ్డి అన్నారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పిఏసిఎస్ వద్ద యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకున్న వారికీ సరఫరా వివరాలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత రబీ సీజన్ లో మండల వ్యాప్తంగా 15,000 ఎకరాల లో వరి పంట సాగులో ఉండగా ప్రతి ఎకరాకు 2 బస్తాల యూరియా ను చల్లడం జరుగుతుందని ఈలెక్కన 30,000 యూరియా బస్తాలు అవసరం ఉండగా ఇప్పటికే 48,000 యూరియా బస్తాలను ఈ మండలానికి సరఫరా చేశామన్నారు. ఆలస్యంగా ఇంకా వరి సాగు అయితే మరో 20,000 బస్తాలాను సరఫరా చేయుటకు జిల్లా యంత్రంగం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. వాతావరణ పరిస్థితి వైవిధ్యాల వల్ల పైరు లో ఎదుగుదల తక్కువ ఉన్నదని కొందరు రైతులు మోతదుకు మించి యూరియాను వాడుతున్నారని ఇలా వాడటం వల్లన పంట దిగుబడి తగ్గడం తో పాటుగా భూసారం దెబ్బతిని నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందన్నారు. పాడి పంట లో భాగంగా పశువుల పేడ, గొర్లు, మేకల ఎరువులను ఉపయోగించి ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేయాలని అన్నారు. అక్రమాలు, దుర్వినియోగం అరికట్టవచ్చానే ఉద్దేశం తో ప్రభుత్వం ఈ యాప్ ను అందుబాటులోకి తెచ్చిందని, అవసరం ఉన్నా రైతులు తీసుకొని ఉంటే సమస్యలు వచ్చేవి కావని , పత్తి సాగు రైతులు కూడా బుకింగ్ చేసి ముందస్తు గా నిల్వ చేయడం తో అక్కడక్కడా సమస్య ఏర్పడిందని తోలుత ఇబ్బందులు కల్గుతున్న వచ్చే సీజన్ నాటికీ కొరత లేకుండా ప్రభుత్వం యంత్రంగం ముందు చూపుతో నిల్వలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పూజ మరియు ఏఈఓ , పిఏసిఎస్ సీఈఓ శేఖర్, సిబ్బంది యాదయ్య, శంకర్ వెంకట్,నోముల మాధవ రెడ్డి, జక్కిడి బాల్ రెడ్డి, ఏపూరి సతీష్, రతిపల్లి యాదయ్య జక్కిడి చంద్రారెడ్డి, ముత్యాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి బాటలు: రంగదామునిపల్లిలో 'పల్లె ప్రగతి' పనులు ప్రారంభం...!




**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలంలోని రంగదామునిపల్లి ప్రాథమిక పాఠశాల రూపురేఖలు మార్చేందుకు 'ప్రజా పాలన - పల్లె ప్రగతి' పనులను సర్పంచ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని పిచ్చిమొక్కలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు తాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టారు. విద్యా సంస్థల పరిసరాలు ఆహ్లాదకరంగా ఉంటేనే విద్యార్థులు ఉత్సాహంగా చదువుకుంటారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భాగ్యలక్ష్మి, పంచాయతీ పాలకవర్గం మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి పురపాలక కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**రామకృష్ణాపూర్ మార్చి 7 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ కమీషనర్, సంచాలకుల ఆదేశాల మేరకు, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యక్రమం) లో భాగంగా క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురపాలక కమీషనర్ ఏ. మారుతి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పురపాలక పరిపాలనలో సమాజ అభివృద్ధిలో మహిళలు పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌన్సిల్ మహిళా సభ్యులకు, మెప్మా సిబ్బందికి , కార్యాలయ మహిళా ఉద్యోగులకు కమీషనర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 99 రోజుల ప్రగతి ప్రణాళికలో మహిళా సంక్షేమానికి, వారి భాగస్వామ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మహిళా సిబ్బంది తమ విధుల్లో చూపుతున్న అంకితభావాన్ని అభినందిస్తూ, కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిల్ సభ్యులు, మెప్మా సిబ్బంది, పురపాలక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# హామీ నిలబెట్టుకున్న కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి

**చౌటుప్పల్,మార్చి 07, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీకి ఇటీవల జరిగిన ఎన్నికలలో 7వ వార్డ్ నుండి కౌన్సిలర్ గా పోటీ చేసి రెండవసారి విజయం సాధించిన కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా సుందరయ్య కాలనీలో వాటర్ ఫిల్టర్ చెడిపోవడంతో ప్రజలు త్రాగునీరు లేక చాలా రోజులుగా ఇబ్బంది పడటం చూసి కాలనీ వాసులకు ఫిల్టర్ ఏర్పాటు చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం శనివారం దివీస్ పరిశ్రమ వారి సహకారంతో సుందరయ్య కాలనీలోని నీటి శుద్ధి కేంద్రానికి వాటర్ ఫిల్టర్ మెటీరియల్ ను తెప్పించారు.మరో మూడు రోజుల్లో వార్డు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఫిల్టర్ వాటర్ ను ప్రారంభించి అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.వార్డు అభివృద్ధి కోసం తాను అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు.కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డికి కాలనీవాసులు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిల్లెలగూడలోని లార్డ్స్ హై స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను మరియు మహిళా సిబ్బందిని సన్మానిస్తూ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప ముఖ్య అతిథిగా హాజరై మహిళా ఉపాధ్యాయులు మరియు మహిళ సిబ్బందికి శాలువాలు కప్పి సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత మాట్లాడుతూ మహిళలు విద్య, విజ్ఞానం, వైద్యం, సాంకేతికత, క్రీడలు, పరిపాలన వంటి అన్ని రంగాల్లో మహిళలు పురుషులకు ఏమాత్రం తక్కువ కాదని తెలిపారు. పాఠశాల డీన్ మిస్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలోనూ ప్రతిభ చాటుతూ సమాజ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ ఎం ఎల్ మరియన్ మహిళా సాధికారతపై ప్రేరణాత్మక ప్రసంగాలు నిర్వహించి, విద్యార్థులకు మహిళల పట్ల గౌరవం మరియు సమానత్వ భావనను పెంపొందించే సందేశాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని మహిళా దినోత్సవ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.



# బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని నిరసన దీక్ష

**మంచిర్యాల మార్చి 7 (క్రైమ్ మిర్రర్):** బీసీల సామాజిక రక్షణ భద్రత కోసం ప్రత్యేకంగా బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్‌లో నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలలో అనేక కులాలు ఇప్పటికీ కుల వివక్షకు గురవుతున్నాయని తెలిపారు. సంచార, అర్ధసంచార జాతుల వారు ఇంకా గ్రామాలకు దూరంగా జీవించాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 79 సంవత్సరాలు గడిచినా బీసీలపై వివక్ష పూర్తిగా తగ్గలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశం, రాష్ట్రంలో పలు సందర్భాల్లో బీసీ మహిళలు అత్యాచారాలకు గురై హత్యలకు గురైన ఘటనలు జరిగాయని, కొన్ని కులాలను వెలివేసిన ఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు బీసీ యాక్ట్ అత్యవసరమని అన్నారు.ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ యాక్ట్‌పై చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో



ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, కర్రె లచ్చన్న, వేముల అశోక్, రామగిరి రాజన్నచారి, చంద్రగిరి చంద్రమౌళి, పరిష్ శ్రీనివాస్, ఆరెందుల రాజేశం, కంపరి వేణుగోపాల్, మురళీశేఖర్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలి

సిఐటియు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** మార్చి 2-2026 తేదీన రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ కార్మికుల వేతనాలు 15 ఫైనాన్స్,రాష్ట్ర ఫైనాన్స్,జనరల్ ఫాండ్ నుండి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ ని వెంటనే వెనుకకు,తీసుకోవాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పైళ్ళ గణపతి రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఎంపీడీవో కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కార్మికులకు ఇచ్చే 9,500రూపాయలవేతనం నెలలు తరబడి చెలించక పోవడంతో సిఐటీయూ గా ఆందోళన పోరాటాలు చేయడంవల్ల స్వయనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వడానికి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చేపడతామని,పంచాయతి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి నేరుగా ప్రభుత్వ మే కార్మికుల అకౌంట్లో వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.ఆ సందర్భంలోకార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు 160 కోట్లు కూడా రిలీజ్ చేయడం జరిగింది,ఆ పద్ధతిలోనే వేతనాలు చెల్లించడం జరిగింది.తరువాత బ్యాంకు ద్వారా వేతనాలు



చెల్లిస్తామని కార్మికుల యొక్క పాన్ కార్డులు ఆధార్ కార్డులు బ్యాంకు వివరాలు సేకరించారు.కానీ బ్యాంకు ద్వారా చెల్లించలేదు నేరుగా టి ఎస్ బి పాస్ ద్వారా నేరుగా కార్మికుల వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తూ 150 కోట్లు విడుదల చేయడం జరిగింది.స్థానిక సంస్థలుగ్రామపంచాయతీ మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే పంచాయతీ కార్మికుల వేతనాలు భద్రతను కాలరాస్తూ 15 వ ఆర్థిక సంఘం నుండి స్టేట్ ఫైనాన్స్ నుండి కానీ లేదా పంచాయతీ ఇతర ఆధార నుండి కార్మికుల వేతనాలు చెల్లించాలని నిర్ణయిస్తూ 2026 మార్చి రెండో తేదీన రాష్ట్ర ప్రభుత్వం సర్కులర్ జారీ చేసింది దీని వెంటనే తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం 51 జీవో సంబంధించిన ప్రతులను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండే నరసింహ కుర్తి రాములు లింగస్వామి సురేష్ పావురాల శీను సాలయ్య యాదయ్య యాదమ్మ సంతోషాలు రాములమ్మ,స్వామి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి సేవలు మరువలేనివి

చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,మార్చి 07. క్రైమ్ మిర్రర్:** దివంగత మాజీమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ బస్టాండ్ ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్, సామిడి రాఘవరెడ్డి, కొసనం రాకేష్ రెడ్డి, ఊడుగు జ్యోతి, కౌన్సిలర్లు పిల్లలమరి మధుసూదన్, ఎండి హన్నుబాయ్, వెలుగ రాజశేఖర్ రెడ్డి,చెన్నగోని అంజయ్య గౌడ్,చామకూర రాజయ్య, బొంగు శీను గౌడ్, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, వెంకటేష్, సురేష్, తడక కోటేశ్వర్, చెరుకు అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీమన్నారాయణ, అంతటి కృష్ణయ్య, చేవగోని వెంకటేశం, చిన్న కొండూరు ఐలయ్య, యాదగిరి, గుర్రం నరసింహ, పాశం రఘుపతి, గోవింద చారి, గోశిక పాండు,నల్ల గణేష్, రఘునందన్ రెడ్డి,టిడిపి నాయకులు, కార్యకర్తలు, మాధవరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## కోడంగల్ మండల అధ్యక్షులుగా మొగులప్ప నియామకం

**జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా అంతమొల్ల లలిత నియామకం**

**వికారాబాద్, మార్చి 07(క్రైమ్ మిర్రర్):** వికారాబాద్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా అంతమొల్ల లలిత,కోడంగల్ మండలం అధ్యక్షులుగా చాకలి మొగులప్ప ను తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కందువా కప్పి సంఘం లోకి ఆహ్వానం పలుకుతూ వారిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ. ఈసందర్భంగా నూతన సభ్యుడు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా జాతి ప్రయోజనాలకోసం చైతన్యం కోసం,వారి అభివృద్ధి కోసం ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ కోసం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తామని మా నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనిమాందాపురం గ్రామంలో నేడే శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ ఆంజనేయస్వామి నవగ్రహ నాగేంద్ర స్వామి ఆలయ సముదాయంలో 18 వ వార్షిక బ్రహ్మోత్సవలను అంగరంగ వైభవంగా జరుపబడును, భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించగలరని దేవాలయ నిర్మాణ దాతలు గ్రామ పెద్దలు తెలిపారు.తేది 8.3.2026 ఆదివారం 12:00 గంటలకు స్వామివారి కళ్యాణము జరుగును.భక్తులచే స్వామివారికి ఒడిబియ్యము సమర్పణ,సాయంత్రం ఐదు గంటల ముప్పై నిమిషాలకు స్వామివారి రథోత్సవం ఘనంగా గ్రామ ప్రజల పెద్దల సమక్షంలో నిర్వహించబడునని తెలియజేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ఆనందం అంబరంను తాగిన వేళ జడ్పీహెచ్ఎస్ నారాయణపూర్ స్కూల్ నందు స్వపరిపాలన దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన వేడుకలకు విద్యార్థులు చక్కని వస్త్రాదరణతో తో విచ్చేసి ఉపాధ్యాయుల పాత్రను శనివారం సమర్థంగా విద్యార్థులు నిర్వహించారు. వారు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో అన్ని బాధ్యతలో కెల్లా ఉపాధ్యాయ పాత్ర అతి క్లిష్టతరం అయినా పాత్రగా అభివర్ణించారు. ఈ పాత్ర నిర్వహిస్తూ అనేక రకాలైన విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతునా ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ పాత్రను సమర్థంగా నిర్వహించారని భవిష్యత్తులో వారు ఇలాంటి ఉన్నత పదవులు పొంది దేశ ప్రగతిలో తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ స్వపరిపాలన దినోత్సవం లో ఎంపీగా కే సందీప్, కలెక్టర్ గా సిహెచ్ వైష్ణవి, డిప్యూటీ కలెక్టర్ గా యు తేజశ్రీ, డీఈవోగా కే



వాణి, సబ్ డివోగా కుష్బూ, ఎమ్మెల్యేగా లక్ష్మి తేజశ్రీ, ఎమ్మెల్సీగా ఎస్ డి ఉమర్, ఎమ్మార్వో గా ఎం కీర్తన, ఎంపీపీగా నాగ విగ్నేష్, ఎంపీడీవో గా ప్రవలిన్, ఎంఈఓ గా శిరీష, సర్పంచ్ గా భవాని, ప్రధానోపాధ్యాయురాలుగా బి నవ్య శ్రీ తమ తమ పాత్రలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె అనిల్ కుమార్, ఎం మోహన్ రావు, డి మాధురి, సిహెచ్ బిక్షం రెడ్డి, వై రజిని దేవి, వి సంధ్యారాణి, డి ఉమామహేశ్వరి, కే కళావతి, బి ముత్యాలు, రేఖ, బి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యంతో మహిళలు ముందుకు సాగాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని బడంగ్ పేట లోని లార్డ్స్ హైస్కూల్లో మహిళ ప్రాధాన్యత గురించి విద్యార్థులు ఉపన్యాసం, నాటికలు, పాటలు, చిత్రలేఖనం, మరియు వ్యాసరచనతో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యా సంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ మహిళలు సాధించిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను గౌరవిస్తూ మహిళ దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ బిర్లు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల హక్కులను సమాజంలో వారి కీలక పాత్రను స్మరించుకోవడం ఎంతో అవసరమని స్త్రీ, పురుష సమానత్వం మహిళ సాధికారతను ప్రోత్సహిస్తూ. ఆకాశంలో సగం



అవకాశంలో సగం అనే నినాదంతో మహిళలను గౌరవించాలని వారి కలలను సాకారం చేసుకోవడానికి మద్దతుగా నిలవాలని తెలియజేస్తూ మహిళ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా దినోత్సవ వేడుకల్లో ఏదులపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనిత కు ఘన సన్మానం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో ఏదులపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనిత ను ఘనంగా సన్మానించారు. పార్టీలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని చైర్పర్సన్ అనితమ్మ సేవలను కొనియాడారు. రాబోయే భవిష్యత్తులో ఆమె రాజకీయంగా అత్యున్నత పదవులు అలంకరించాలని మాల మహానాడు జేఏసీ నాయకులు ఆకాంక్షించారు. మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం మహిళలకు ప్రాధాన్యత సమాజానికి దిక్సూచిగా నిలవాలని, మహిళలు ఇంకా అభివృద్ధి చెందాలని, మహిళల్లో పూర్తి చైతన్యం రావాలని, తమ హక్కుల సాధనలో అంబేద్కర్ రాజ్యాంగం మార్గదర్శకమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జేఏసీ నాయకులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు, ఎస్సీ ఎస్టీ బీసీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం వ్యవస్థాపకులు, జై భీమ్ నారమళ్ళ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింతపల్లి వెంకటేశ్వర్లు, వెంకటగిరి, నాగటి దుర్గాప్రసాద్ (9వ వార్డు), మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్

**మంచిర్యాల మార్చి 7 (క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా పరిశీలించి పురోగతిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రూ. 129.25 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుండగా, రూ. 23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తోందన్నారు. అనంతరం సాయికుంట ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల పనులను కూడా కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ పై అవగాహన సదస్సు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఎంఎస్ఎంఈర్యాంప్,కార్యక్రమం కింద జిల్లా పరిశ్రమల కేంద్రంలోని ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఈడిసీ) మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని మహిళా సమాఖ్య భవనంలో జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ పై దాదాపు 30 మందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ ఆఫీసర్ శ్రీకాంత్ ఎస్సీ ఎస్టీలకు ఉన్న అవకాశాలు స్కీములు మరియు బెనిఫిట్ ల గురించి వివరిస్తూ ఎస్సీలు ఎస్టీలు వ్యాపారం ఎలా చేసుకోవాలి దానియొక్క విధి విధానాల పై అవగాహన కల్పించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజరు నాగార్జున మాట్లాడుతూ అర్హులైన వారు సరైన పత్రాలతో బ్యాంకును సంప్రదిస్తే ముద్ర రుణాలు సులభంగా మంజూరు అవుతాయని బ్యాంకుల రుణాల విషయంలో బ్యాంకుల విధి విధానాలు షరతులు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈడీసీ అసిస్టెంట్ మేనేజరు మహేష్ , ఏపీఎం అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండలఅధ్యక్షులు రామచంద్రుమాల మహానాడు అధ్యక్షులు, నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.




# ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చక్కటి వేషధారణతో పాఠశాలకు విచ్చేసి తోటి విద్యార్థినీ విద్యార్థులకు పాఠాలు బోధించినారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని ఉపాధ్యాయ వృత్తితో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులను మంచి దేశ పౌరులుగా తీర్చిదిద్దవచ్చని అన్ని రకాలుగా సమాజానికి అవసరపడే వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఒక్కటేనని కావున విద్యార్థిని విద్యార్థులు అందరూ బాగా చదువుకొని మన గ్రామానికి మన రాష్ట్రానికి మన దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీగా సూరజ్, ఎమ్మెల్యేగా సాయి కృష్ణ ,ఎమ్మార్వో గా చైతన్య ,చైర్మన్ గా అక్షయ ,కలెక్టర్గా అవంతిక ,డిప్యూటీ కలెక్టర్గా శృతిక ,డి ఈ ఓ గా తపస్య ,ఎండిఓ గా సహస్ర డిప్యూటీ డిఈఓ గా



శాన్వి, ప్రధానోపాధ్యాయులుగా ఉజ్వల, కృష్ణ కౌశిక్, పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా హేమాశ్రీ ,మోక్ష ,అక్షిత, హరీషామహవిష్, అయాన్ , దీక్షిత్, మనస్విత్ ,అభిరాం, ప్రణీత్ ,స్రవంతి, ఐశ్వర్య ,హర్షిత, సాత్విక ,శ్రీనిధి , శ్రీలక్ష్మి, దుర్గాదేవి, వర్షిత్, మహేష్ ,ప్రణయ్ ,లు పాల్గొన్నారు చక్కగా విద్యాబోధన చేసిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బహుమతి ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు...

# వనప్రవేశంతో ముగిసిన నాగులమ్మ జాతర

- ఐదు రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న వనదేవతలు
- చివరి రోజు ఆలయానికి పోటెత్తిన భక్తులు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ లో ఐదు రోజుల పాటు నాగులమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా జరిగి శనివారం వనప్రవేశంతో ముగిసింది .ఐదు రోజుల పాటు జరిగిన జాతరలో శనివారం చివరి రోజు కావడంతో ములుగు జిల్లాతో పాటు ఇతర జిల్లాలనుండి ఛత్తీస్ ఘడ్,మహారాష్ట్ర నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. జాతరలో చివరి రోజున మణి రూపంలో ఉన్న నాగులమ్మ,సడాలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన పూజారులు గండోర్రె గుట్టకు నాగులమ్మను,ఎర్రట్టల గుట్టకు సడాలమ్మను డోలు వాయిద్యాల నడుమ సాగనంపారు. ఈ సందర్భంగా భక్తులు చల్లగా కాపాడమని నాగులమ్మకు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త,మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా పూజారులు సోడి సత్యం,కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క,చౌళం భవాని,మడకం సుప్రజ,పోలిశెట్టి స్వరూప,వడ్డెలు కోర్స శ్రీకాంత్ ,మూయబోయిన




శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ మేనేజింగ్ ట్రస్ట్,ఆలయ ధర్మకర్త బాడిశ రామకృష్ణ స్వామీజీ మాట్లాడుతూ ఐదు రోజులు వైభవంగా సాగిన నాగులమ్మ మహా జాతరకు సహకరించిన ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా వారికి ,విద్యుత్ శాఖ అధికారులకు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించిన ఏటూర్ నాగారం సీఐ అనుముల శ్రీనివాస్,మంగపేట ఎస్సై టి.వి.ఆర్. సూరి ,రాజకీయ నాయకులకు,అధికారులకు,ఆదివాసి కులపెద్దలకు,జాతర లో మెడికల్ క్యాంపు నిర్వహించిన బ్రాహ్మణపల్లి పి హెచ్ సి సిబ్బందికి ధన్యావాదాలు తెలిపారు.

# బీఎస్పీ మంచిర్యాల జిల్లా కమిటీ ప్రకటన



**మంచిర్యాల, మార్చి 7 (క్రైమ్ మిర్రర్):** బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీని పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వాక ఈఎన్టీ ట్రస్ట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయం వెల్లడించారు. సమావేశానికి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బోయిన్‌పల్లి సంతోష్ కుమార్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఉప్పరి సాగర్‌ను జిల్లా కోశాధికారిగా, రాచర్ల సరేష్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఎండీ మాతిన్ ఖాన్, శెట్టి ప్రవళికలను జిల్లా ఈసీ సభ్యులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జోన్ ఇన్‌చార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జులు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, బాంసెప్ జిల్లా కన్వీనర్ శెట్టి శంకరయ్య, నాయకులు సిరికొండ బోస్, దాగం వాలీ హైదర్, గాజుల శంకర్, రహీం బాబా, దుర్గం గంగారాం, మడిపల్లి రాములు, కృష్ణ, శ్రీనివాస్, మహిళా నాయకురాలు కాదాసి భాగ్యలక్ష్మి, ముల్కల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మోటాపురంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నేలకొండపల్లి మండలంలోని మోటాపురం గ్రామంలో శనివారం ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కూడా ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో పసికందును అత్యంత అమానుషంగా కాలితో తన్ని పాప మరణానికి కారణమైన అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో మహిళలు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు శ్యామనేటి పద్మ, పుణ్యవతి, లక్ష్మీ, నిర్మల, రాధిక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

కేజీబీవీ, ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలించిన కలెక్టర్



**మంచిర్యాల మార్చి 7 (క్రైమ్ మిర్రర్):** విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టికలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు సకల సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాలల్లో త్రాగునీరు,విద్యుత్, విద్యార్థినీ,విద్యార్థులకు వేర్వేరు మరుగుదొడ్లు, అదనపు గదులు, ప్రహరీ గోడ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. మార్చురీ గది నిర్మాణ పనులను కూడా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు విద్యావంతులైతే వారి కుటుంబం,సమాజం అభివృద్ధి చెందుతుంది

ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** పిఆర్టియు జిల్లా కార్యాలయంలో పి ఆర్ పి ఏ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే ఆ కుటుంబం ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని, మంచి విలువలు కలిగిన వ్యక్తులు తయారవుతారని మహిళలు అని రంగాల్లో పాల్గొని దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా సమాజంలో మంచి విలువలు కలిగిన వ్యక్తులు తయారవ్వటానికి ఉపాధ్యాయులుగా మీరు పోషించిన పాత్ర మరువలేనిదని, వెలగట్టలేనిదని ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన మహిళా విశ్రాంత ఉద్యోగులకు జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఘనంగా సన్మానించి బహుమతులు అందజేయడమైనది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, వారు పని చేసిన కాలంలో అనుభవాలను, సాధించిన విజయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం మధు, కే వెంకట నరసయ్య, జిల్లా కన్వీనర్ వై వి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు శేఖర్ రావు , పి కొండలరావు, ఆర్ సుమతి , టీ జయమ్మ , కనకదుర్గ, కస్తూరి , సంపూర్ణ, విజయశ్రీ , ఎం సీతారామయ్య, ఎస్ లక్ష్మణరావు , కొత్త శ్రీనివాసరావు, వి జగన్ మోహన్ రావు, గురవయ్య, జి వీరయ్య, ఎంఏ హమీద్, యోహాన్, ఎస్ చంద్రశేఖర్, కే పురుషోత్తమరావు, మరియు పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : సర్పంచ్ పాలకూరి రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మునుగోడులో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు...సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ఆధ్వర్యములో పలు వీధులను పరిశీలించారు..వీధులలో , బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని,గ్రామంలో వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,మన ఇంటి ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే, మనం ఆరోగ్యంగా వుంటామన్నారు..ప్రతి ఒక్కరు అభివృద్ధికి సహకరించాలని కోరారు..సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## పేదవారి ఆకలి తీరుస్తున్న హోప్ ఫౌండేషన్...



**చందా నాగర్ క్రైమ్ మిర్రర్ :** ఆకలితో ఉన్న పేదవారి కడుపునింపాలనే లక్ష్యంతో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సుమారు మూడు సంవత్సరాల క్రితం శనివారంనాడు చందానగర్లోని గంగారం. ఉడా కాలనీలోని హోప్ కార్యాలయం వద్ద అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఈ శనివారం 174వ వారం హోప్ ఆధ్వర్యంలో అన్న వితరణ నిర్వ“ హించారు. ఈ అన్న దాన కార్యక్రమంలో సుమారు 2150 మంది పాల్గొని భోజనాలు స్వీకరించారు. హోప్ చైర్మన్ అందుబాటులో లేకపోయిన వారి సిబ్బంది ఎదావిధిగా అన్నని తరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూసుకుంటున్నారని, మంచి భోజనం పెట్టి తమ కడుపు నింపుతున్న హోప్ చైర్మన్ చల్లగా ఉండాలని భో జనానికి విచ్చేసి వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి సారించండి

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి సారించి ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి.సంజీవరావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రాజుపేట రైతు వేదికలో ఉద్యాన వనశాఖ అధికారి కొప్పిరి లావణ్య అధ్యక్షతన ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యనవన శాఖ అధికారి సంజీవరావు,కె ఎన్ బయో సైన్సెస్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ తరతరాలుగా రైతులు సాంప్రదాయ వ్యవసాయం చేస్తూ నష్టాలను చవిచుస్తున్నారని ఉద్యనపంట ఆయిల్ ఫామ్ పై రైతులు దృష్టి సారిస్తే మంచి లాభాలు వస్తాయన్నారు. జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ రావడం శుభ పరిణామమని సాగు విస్తీర్ణంలో మంగపేట మండలం ముందంజలో ఉందని తెలిపారు. సాగులో పాటించవలసిన మెలకువలు, ప్రభుత్వం అందిస్తున్న అనేక రాయితీల గూర్చి వివరించారు. కేఎన్ బయోసైన్స్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ సహచర రైతులను సైతం ఆయిల్ పామ్ పంట సాగుచేసేలా కృషి చేయాలన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని సంవత్సరంలోపు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ ఈ ఓ మౌనిక, కంపెనీ ఎగ్రికల్చర్ ఆఫీసర్స్ సాంబశివరావు, సురేష్ రాజుపేట, బ్రాహ్మణపల్లి, సంగంపల్లి, నర్సింహాసాగర్, వాడగూడెం, బోర్ నర్సాపురం, మల్లూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణ వీరనారి మహిళ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

**మహిళలు స్ఫూర్తిగా తీసుకొని చేయి చేయి కలుపుదాం మహిళలకు చేయూత నిద్దాం అనే నినాదంతో అందరం ఐకమత్యంగా కదులుదాం కలిసి పని చేద్దాం**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తెలంగాణ వీరనారీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి అధ్యక్షతన ప్రారంభమైంది . మహిళ నాయకురాలు అడ్వకేట్ చావా శృతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పటికీ ఎన్నో సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మహిళా దినోత్సవం ఎలా ఏర్పడిందంటే 1908 లో న్యూయార్క్ నగరంలో జూట్ కార్మికులు 19 గంటల పనిని శ్రమను యాజమాన్యం ఎక్కువగా దోచుకుంటుందని 10 గంటలు తగ్గించాలని పదిహేను వేల మంది కార్మికులు రోడ్డు ఎక్కి ధర్నా చేశారు. 1909 అంతర్జాతీయ మహిళ దినోత్సవ ఏర్పాటు చేశారని అన్నారు . సఖి అడ్వకేట్ అంజలి సఖి అడ్మిన్ సరిత మాట్లాడుతూ మహిళలు సమస్యలకు భయపడుద్దని కౌన్సిలింగ్ సఖీ ద్వారా ఇస్తామని 1908 కి ఏ సమయంలోనైనా మీరు కాల్ చేస్తే సఖి సభ్యులు మీ ముందు ఉంటారని మీకు అండగా సఖి ఉంటుందని అన్నారు . నైన్ టీవీ సీనియర్ జర్నలిస్ట్ ధనలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మన తెలంగాణ అనే కాదు ఆంధ్ర ఢిల్లీ ఇతర రాష్ట్రాలు దేశాలు అమెరికా ఇటలీ ఫ్రాన్స్ ఇలా అన్ని దేశాల్లో అంతర్జాతీయంగా జరుపుకునే పండుగ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అన్నారు . మహిళలు స్ఫూర్తిగా తీసుకొని చేయి చేయి కలుపుదాం మహిళలకు చేయూత నిద్దాం అనే నినాదంతో అందరం ఐకమత్యంగా కదులుదాం కలిసి పని చేద్దాం అనే పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరనారీ మహిళా సంఘం జిల్లా నాయకత్వం సిహెచ్ సత్యవతి భూక్య మణి ఇనపనూరి నాగలక్ష్మి తిప్పర్తి రమ్య కటకం వెంకటలక్ష్మి వరద లలిత మండల్ భవాని చాట్ల సునీత భవాని బి కోటేశ్వరి ఐదవ డివిజన్ బల్లేపల్లి జవాను విజయ దైతా ప్రవల్లిక నిమ్మ తోట రోజా బాదావత్ బాలాజీ హోమం రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు మంచు కిరణ్ కుమార్ జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు .

# డిండి ఎత్తిపోతల పథకానికి వెన్నుపోటు పొడుస్తున్నా పట్టించుకోని నల్లగొండ జిల్లా మంత్రులు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 07(క్రైమ్ మిర్రర్):** డిండి ఎత్తిపోతల ద్వారా శివన్నగూడెం రిజర్వాయర్ కు కృష్ణా జలాలను తెచ్చి అక్కడినుండి లిఫ్ట్ ద్వారా రాచకొండలో రిజర్వాయర్ ను ఏర్పాటుచేసి,సంస్థాన్ నారాయణపురం మండల రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ ఇవాళ భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన మండల కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ శ్రీశైలం నీటిని తరలించుటకు గాను పాలమూరు రంగారెడ్డి జిల్లాలకు 1.50 టీఎంసీ మరియు నల్లగొండ జిల్లాకు 0.50 టీఎంసీ నిర్ణయం జరిగినది. ఇందులో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుండి 437.00 మీ. లెవెల్ నుండి వట్టేం రిజర్వాయర్ కు నీటిని పంపు చేయుటకు ప్రాజెక్టు పూర్తి చేయబడినది. డిండి కాల్వకు మాత్రం కుంటి సాకులతో 440 మీ. లెవెల్ నుండి నీటిని తీసుకోవడానికి నిర్ణయం చేశారు. 3 మీ. పైకి పెట్టుట ద్వారా డిండి కాల్వకు నిర్ణయించబడిన 6000 క్యూసెక్కులకు బదులుగా 1500 క్యూసెక్కులు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. ఇట్టి నిర్ణయంలో మహబూబ్ నగర్ సిఇ, డిజైన్ల సిఇ చేసిన మోసానికి ఇఎన్సి వంతపాడి రిటైర్ అయ్యే రోజున 31.01.2026 న సంతకం చేసి వెళ్ళినాడు. జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మరొక మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉండి కూడా మన ప్రాంతానికి మన జిల్లాకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని పట్టించుకోక పోవడం విచారకరం, స్వయానా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన ప్రతిపాదనకు తూట్లు పొడిచి వేల కోట్లు ఖర్చు చేసి కూడా ఫ్లోరిన్ బాధితులకు మంచినీరు,లక్షల మందికి మంచినీరు మునుగోడు, దేవరకొండ,ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజక వర్గాలకు మంచినీరు, సాగునీరు, పరిశ్రమలకు శివన్నగూడెం రిజర్వాయర్ (రాచకొండ లిఫ్టు ద్వారా) ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ ఇంకా ఎన్నో వ్యవస్థలకు నీరు ఇవ్వడానికి చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థం అయ్యే పరిస్థితి ఏర్పడింది. కావున పంపకాల ప్రకారం నీరు పొందుటకు ఏదుల రిజర్వాయరు రెండు వైపులా ఒకే లెవెల్ అనగా 437 మీ. నీరు తీసుకొనుటకు ఉంచి డిజైన్ల సిఇ చెప్తున్న కుంటి సాకుకు బదులుగా ఇతర ఇంజనీరింగు ఆలోచన చేసుకొని మునుగోడు నియోజకవర్గం రైతాంగానికి సంస్థాన్ నారాయణపురం మండల రైతాంగానికి ఈ జిల్లా మంత్రులు పనిచేయాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన ఉద్యమానికి తెరలేపుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా మంత్రులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి, జిల్లా నాయకులు వంగరి రఘు,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉప్కాగుల గిరిబాబు గౌడ్ నారాయణపురం 3వ వార్డు సభ్యులు సింగం బిక్షపతి సీనియర్ నాయకులు నాయకులు బద్దం యాదయ్య గౌడ్ సంగిశెట్టి లక్ష్మీనారాయణ, కోవూరు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# చోల్లేడులో స్వపరిపాలన దినోత్సవం



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలంలోని చోల్లేడు ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు అధికారులుగా ప్రజాప్రతినిధులుగా తమ విధులను నిర్వర్తించారు.. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్పంచ్ కదిరే లింగస్వామి బహుమతులు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..




# శాంతినికేతన్ పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన.

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని విటి నగర్, మాల్ లోని శాంతినికేతన్ హైస్కూల్లో శనివారం విద్యార్థులకు, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా, ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతపల్లి ఎస్ఐ రాంమూర్తి మాట్లాడుతూ, సమాజానికి చీడపురుగులా మారిన డ్రగ్స్ అలవాటుకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, డ్రగ్స్ రహిత తెలంగాణ, మన అందరి ధ్యేయం, కావాలని పిలుపునిచ్చారు.బాలల భద్రత, యాంటీ డ్రగ్ డ్రైవ్ పై అవగాహన కల్పించారు. హెల్ప్ లైన్ నంబర్ 1908 గుర్తుపెట్టుకొని, ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే ఈ నంబర్కు, ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని వారు కోరారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, మాదకద్రవ్యాల వ్యతిరేక నినాదాలతో కూడిన ఫ్లెక్సీలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ఐ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# బిజెపి నేలకొండపల్లి మండలం ప్రశిక్షణ కార్యక్రమం విజయవంతం

**మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశాలమేరకు పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 మండల ప్రశిక్షణ శిబిరం నేలకొండపల్లి మండలంలోని స్థానిక శ్రీకర గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది మొదట దీనికి ముఖ్య అతిథిగా పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి నేలకొండపల్లి మండలం ప్రశిక్షణ కార్యక్రమం విజయవంతం అయినందుకు రాష్ట్ర జిల్లా నాయకులు బిజెపి నేలకొండపల్లి మండలం కమిటీని అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వక్తలు వాసకి దేవకిరావు నున్నా రవికుమార్, గల్లా సత్యనారాయణ, మంద సరస్వతి, వేల్పుల సుధాకర్, జ్వాల నర్సింహారావు, దుర్గా ప్రసాద్ రెడ్డి కార్యక్రమ మండల ప్రభారి కళ్ళెం విజయారెడ్డి, నాయకులు నాయుడు రాఘవరావు, భువనసి దుర్గారావు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం, మన్నె కృష్ణారావు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ,కందరబోయిన గోపి, పుట్టా సత్యనారాయణ, కొండా హర్ష వర్ధన్,తేజవత్ మల్లికార్జున్, ఎలిగేటి నరసింహారావు , ఎలిగేటి వెంకటేష్, గురజాల వీరబాబు, కొదమగుండ్ల స్వామిదాస్, మన్నె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

